పూసపాటి కృష్ణంరాజు

ఝూమ్మని వర్షం వస్తోన్న శబ్దం వినిపించింది. పాతికేళ్ళ క్రైలావచ్చిన్ శంకరం పంచరు పడ్డ సైకిలు భుజాన్ని వేసుకొని గబగబా వాలు గడుగులు వేసి ఏటిగట్టున చిప్పచెట్టుకింద నెలవు చేసుకొని నిలుచొన్నాడు.

రాజాగా వచ్చిన వానజల్లు టపటప నాలుగు చినుకులు రాల్చి వెళ్ళిపోయింది.

చీకటి కన్నుచించుకొన్నా దారి కానరావటం లేదు ఆకాశం నల్లని మేఘాలతో మసి పూసుకొంది. జావ్వాకు మీదనుండి నీటిబొట్లు నెత్తి మీద పడుతోన్నాయి. ధణు తెగిరిపోయేలా ఉరిమిన శబ్దానికి శంకరం గుండెలు చేత్తో గట్టిగా అదిమి పట్టుకొన్నాడు.

“నాపాలిట టాంపలా యీ సైకి లొకటి దాపరించింది. గాలున్నంతవరకూ విమానంలా మోసుకొచ్చింది. యిప్పుడు దీన్ని మొయ్యలేక చస్తున్నాను” అనుకొన్నాడు.

దారీ తెన్నూ తెలియని అడవిలో చిక్కుకొన్నాడు. కొన్ని చుట్టుదారి అయితే మట్టుకు రోడ్డు—

క్రాలిబాట సైకిలు సున్నగా జారుకొంటూ వరుగెత్తవలసిన మార్గం ఒదులుకొన్నాడు. అగచాట్లు పడవలసిన అగత్యం ఉండగా బుద్ధి గడ్డి తినకేం చేస్తుంది ?

ఏటిదిక్కున మెరిసింది.

"నీరట్టే లేదు ఏరుదాటి వెళ్ళిపోవచ్చు అవతలి గట్టు చేరుకొని ప్రయత్నిస్తే ఏదేనా ఊరు కనిపించదా ! కనీసం పశువులపాక దొరికినా తల దాచుకోవచ్చునే ! ఉప్పెన నుండి బయటపడితే తరువాత చూసుకొందాం ఇక్కడ నిలుచుంటే ఏం లాభం !" అని శంకరం సైకిలు యీడ్చుకొంటూ ఏటిగట్టు దిగేడు.

సైకిలు బరువుకి కాళ్ళు యిసుకలో కూరుకుపోతున్నాయి ఉరుములు, మెరుపులు, గంభీరంగా అల్లుకొన్న పొదలు, చెట్లు, అలసిన శంకరం ప్రాణానికి భయాన్ని ముడివేస్తోన్నాయి

కట్టుకొన్న భార్య కాళ్ళా వేళ్ళా పడి బ్రతిమాలింది పిల్లనిచ్చిన మామ ఒక్కరోజు ఉండి వెళ్ళమన్నాడు ఎలా ఉంటాడు ! తను వెళదామనుకొన్నాడు—వెళదామనుకొన్నప్పుడు ఉండమనడానికి వాళ్ళకేం హక్కుంది ?

"ముసలాయన అంత మరీ నీచంగా గడ్డం పట్టుకొని ఆగమంటాడేం! నేను వెళతానంటే సరే వెళ్ళిరా నాయనా ! అనవలసింది పోయి ఏవిటా అపశకునం ! వచ్చి 'బ్రూట్స్'—వీళ్ళ ఉసురే తగిలింది లేకపోతే యీ ఉపద్రవం ఏవిటి ? దారి తప్పిపోవటం ఏమిటి ? దీన్ని మోసుకొని ఎక్కడికి తగులణ్ణు ? ఉరుములకు హద్దూ పద్దూ లేదు పిడుగులు పడి ఎందరు చావలేదు ఎన్ని కథలు వినలేదు కొంపదీసి ఒక పిడుగు నామీద పడితే ' మసే ! ఒక్క షాక్‌తో మాడి బొగ్గయిపోతాను'! శంకరం ఒళ్ళు జలదరించింది.

ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని పరుగు వడకగా ఆ చీకట్లో దారికోసం తడుముకొంటూ ఒక ఫర్లాంగు దూరం వెళ్ళాడు.

ఈసారి పెద్ద జల్లే వచ్చింది. ఊపిరి తీసుకోనివ్వకుండా నాలుగు దెసలనుండీ వర్షం దిమ్మదిరగా బాత్తోంది బట్టలన్నీ తడసిపోయి నీరు గారుతోన్నా ఖాతరు చెయ్యడంలేదు ఒకవంక చలి రెండోవంక భయం. రెండూ కలసి శంకరం గుండెల్ని దొలిచేస్తున్నాయి.

ఆకాశంలో జిగేలున మెరుపు మెరిసింది శంకరం కళ్ళు గట్టిగా మూసుకొన్నాడు—మేఘాల గర్జన తప్ప ఎక్కడా పిడుగు పడినట్టు లేదు. కళ్ళు విప్పి చూసేడు జల్లు కాస్త తెరపిచ్చింది. ఎదురుగ్గా చిన్న గుడ్డిదీపం కంటికానింది.

చెట్ల మధ్యనుండి మసక మసకగా కనిపిస్తోంది అంత స్పష్టంగా లేకపోయినా శంకరానికి ఆ దివ్వె వైకుంఠమ్మై తోచింది వెల్తురు వస్తోన్న దిక్కుగా గాలి వలిపిరిలో యీడుకొంటూ అవస్థపడుతూ వెళ్ళాడు. కొంతదూరం వెళ్ళింతరువాత ఆ దీపం విడిపోతూ రెండు మూడు దీపాల్లా కనిపించింది. ఆరిపోయి మళ్ళా వెలిగింది. శంకరం నిలుచొని నిదానంగా పరిశీలించేడు. అనుమానంగానే ఉంది అయినా ధైర్యం చిక్కబట్టుకొని ముందుకే వెళ్ళాడు. వెళుతోన్నకొద్దీ దీపం అతననుకొన్నట్టూ మరీ చిన్నదైపోలేదు. కాస్త కాస్తంత పెరిగి పెద్దదైన ఎలక్ట్రిక్‌లైటు కాంతి కిరణాలను విరజిమ్ముతూ కనిపించింది

ఈ అడవిలో కూడా ప్రభుత్వం విద్యుత్తు సప్లయి చేసినందుకు కాస్త గర్వపడ్డాడు గేటు దగ్గరకు చేరుకొన్నాడు అడపాదడపా ఆకాశం మెరుస్తోన్నా, వానజల్లు కొట్టడంలేదు. గేటుదాటి ఆవరణలో ప్రవేశించడంతోనే మనసు కుదుటపడింది నవీన పద్ధతిలో కట్టుకొన్న బంగళా, బంగళా చుట్టూ మూడడుగులు ఎత్తున ప్రహరీ గోడ, ఆవరణలో చక్కని పూలమొక్కలు, పోర్టికోకి అనుకొని ఒకవంక మాలతీ లత — రెండోవంక నైట్ క్వీన్. రెండూ విరబూసినట్టున్నాయి. గుమ్మని పరిమళాలు విరజిమ్ముతూ, శంకరాన్ని ఆహ్వానిస్తున్నాయి సైకిలు పోర్టికో స్తంభానికి ఆనించి తడచిన బట్టలు పిండుకొంటూ వరండావైపు వెళ్ళాడు గుమ్మానికి కట్టిన అందమైన లతలతో కూడుకొన్న సిల్కు కర్టెన్ గాలికి విలవిల్లాడుతోంది అక్కడ సన్నని ట్యూబులైటు వెన్నెలలా కాంతిని వెదజల్లుతోంది లేత గులాబీరంగు ఫ్రాక్ తొడుక్కొని గులాబీలూ, మల్లెలు, నింపుకొన్న చిన్న పూలసజ్జతో చిరునవ్వు నవ్వుతూ ఆరేడేళ్ళ పాప వరండాలో తనను పిలుస్తోన్నట్టుగా కనిపించింది.

"పాపా" అని పిలచేడు శంకరం.

పాప పలుకలేదు, నవ్వడం తప్ప నవ్వుతోన్నప్పుడు పలువరుస ముత్యాల్లా వెలుగుతోంది బుగ్గలు టమోటా పండులా సొట్టలు పడి ముద్దొస్తున్నాయి.

"పాపా—మీ నాన్నగారు లేరూ ?" పాప ముసిముసి నవ్వులు నవ్వుకొంటూ గుమ్మానికి ఉండే సిల్కు కర్టెన్‌లో నుండి గదిలోకి అదృశ్యం అయిపోయింది

"వెళ్ళి వాళ్ళ నాన్నను పిలుచుకొస్తుంది చిన్నపిల్ల సిగ్గుపడులోంది" అనుకొన్నాడు శంకరం.

"ఇలాంటి ప్రదేశంలో ఇల్లు కట్టుకొని ఏకాంతంగా ఉంటూ వీళ్ళు కుక్కను పెంచుకోకపోవడం ఆశ్చర్యంగా ఉంది ఈవాళ కాస్త తనను తలదాచుకోనిస్తే వీళ్ళకు ఎక్కడైనా సంపాదించి మంచి డాగ్‌ని ప్రజంటు చేయాలి. బెంగుళూరు నుంచి ఆల్సేషియన్ని ప్రకాశరావు పంపిస్తానన్నాడు. ఇంటికి వెళ్ళగానే ఉత్తరం రాసి రప్పించాలి ....

పాప చెప్పినట్టు లేదు . . ఎవరూ మాట్లాడుతోన్న అలికిడి వినిపించడంలేదు వీళ్ళెంత ప్రశాంతంగా ఉన్నారు ! ....

పాప చెప్పడం మరిచిపోయిందా ? ... చిన్నపిల్లకు మాటలు రావేమో ? లేక వాళ్ళ నాన్న యింట్లో లేరా ఆడవాళ్ళు భయపడుతోన్నారా ? ఛ—ఛ—యింత ధైర్యంగా తలుపులన్నీ తెరచుకొని కూర్చునేవాళ్ళకు భయమేమిటి ? రైంమని వీస్తోన్న గాలికి తడచిన బట్టలు మంచు ముక్కలా ఒంటిని కరచేస్తున్నాయి సిల్కు కర్టెన్ వద్దకు వెళ్ళి లోనకు తొంగిచూసేడు. అందమైన ఫర్నిచర్‌తో డ్రాయింగ్‌రూము ఫేషనబుల్‌గా అమర్చబడి కన్నుల కింపుగా ఉంది. సోఫాలో ఒకాయన కళ్ళజోడు పెట్టుకొని పుస్తకం చదువుకొంటున్నాడు. జుత్తు నెరసిపోయి తెల్లగా పట్టులా ఉంది. శంకరం నిశ్శబ్దాన్ని భరించలేకపోయాడు. చలికి ఒణుకుతోన్న గొంతుకతో,

"ఏమండీ !" అని మెల్లిగా పిలిచేడు. జవాబు లేదు. కొంచం రెట్టించిన గొంతుకతో,

"ఏమండీ !"

ఆయన చదువుతోన్న పుస్తకంలో నుండి తలెత్తి శంకరంవైపు చూసేరు పుస్తకం ముడిచి కళ్ళజోడు చేత్తో పట్టుకొని శంకరం వద్దకు వచ్చి,

"ఎవరు కావాలి ?" శంకరానికి జవాబు తోచలేదు గుడ్లప్పగించి ఆయనవైపు చూసేడు

"అయ్యో తడిచిపోయినట్టున్నారే ! రండి, రండి" అని తన జవాబుకోసం ఎదురు చూడకుండానే గబగబా ప్రక్క గదిలోకి వెళ్ళి యిస్త్రీ చేసిన పంచ, తువ్వాలు తీసుకొచ్చారు

"ముందా తువ్వాలుతో శుభ్రంగా ఒళ్ళు తుడుచుకొని ఆ పొడిపంచ లుంగీ వేసుకోండి లేక లేకపోతే జలుబు చేస్తుంది" అని శంకరం బుజం తడుతూ చేతిలో పెట్టేరు

శంకరం అనుమానించలేదు వెంటనే వరండాలోకి వెళ్ళి, తువ్వాలుతో చక్కగా తలంతా తుడుచుకొని పంచ లుంగీ పోసుకుని, తడిబట్టలు పిండి, మాలతీ లత చెంతను వేలాడుతోన్న దండెం మీద ఆరబెట్టుకొని తిరిగి గదిలో అడుగు పెట్టేసరికి ముసలాయన వంకీకి తగిలించిన స్లేక్ షర్టుతో సిద్ధంగా నిలుచొని తనకోసం ఎదురు చూస్తున్నారు.

"అబ్బే అఖ్కర్లేదండీ ! ఎందుకూ ..." అని శంకరం మొగమాట పడ్డాడు

"తొడుక్కోండిసార్ ! లేకపోతే చలితో చస్తారు" అని చనువుగా స్లేక్‌షర్టు తీసి మీదకు విసిరేడు. శంకరం సిగ్గుతో తల వంచకొని తొడుక్కున్నాడు తనకోసం ప్రత్యేకం ఆర్డరిచ్చి కుట్టించినట్టు సరిగ్గా సరిపోయి లైటుగా ఒంటిని పట్టి కాస్త వెచ్చదనాన్నిచ్చింది

"దారి తప్పిపోయాను పైగా సైకిలు పంక్చరైపోయింది. గాలివానలా యీ ఉప్పెన మీరు దేవుళ్ళా నన్ను రక్షించారు తిరిగి వెళ్ళిపోదామనుకున్నాను అమ్మాయి వరండాలో కనిపించింది .... పాప బలే తమాషా చేసింది. అట్టే కనిపించి అలా తుర్రుమని తుర్రుపిట్టలా ఉడాయించింది. మీ చిన్నమ్మాయా ?"

"మా చిన్నమ్మాయిని మీ రెప్పుడు చూసేరు ! అసలదీ వేళప్పుడు వరండాలో నిలుచోదే ! అదిగో ! అమ్మాయ్ ! అద్దం, దువ్వెనా తీసుకొచ్చావా ?" అన్నాడు

శంకరం వెనుకపక్క గది తెర తొలగించుకొంటూ ఒక చక్కని, పదహారేళ్ళ పడుచు కళ్ళు మెరిసిపోయేలా జిగేల్‌మంటూ అద్దం దువ్వెన తీసుకొచ్చి శంకరానికి ఎదురుగ్గా నిలుచొంది. ఆ లావణ్యం, ముట్టుకొంటే పాలు గారిపోయే ఆమె బుగ్గలు, విశాలమైన కళ్ళూ, నాజూకైన

(45-వ పేజీ చూడండి)

ముక్కూ, అజంతా శిల్పంలా శరీరం నిండా ఒంపులు, గుండ్రటి బుజాలు, దీర్ఘమైన చేతులు, గులాబీరంగు అరచెయ్యి, చేతికి సన్నని వేళ్ళు, వేళ్లను పాలిష్‌చేసిన గోళ్ళు, అరచేతిలో అద్దం, దంతపు దువ్వెన—శంకరం స్తంభించిపోయి కన్నార్పకుండా చూస్తోన్నాడు.

"మా చిన్నమ్మాయి, పార్వతి. ఇక్కడ ఉండేదల్లా మే మిద్దరమే వంటవాడు చీకటి పడకముందే వంటంతా సిద్ధంచేసి వెళ్లిపోతాడు. ఉదయం మళ్లీ కాఫీ వేళకుగాని రాడు . . తల కాస్త దువ్వుకోండి" అని ఆయన హెచ్చరికచేసేడు.

"విచిత్రంగా ఉంది. ఇందాక చూసిన పాప ఎవరు ? ఇద్దరే ఉన్నామంటాడేవిటి ?"

"అందమైన మీ ముఖారవిందంమీద ఆ పిచ్చుక గూడు కాస్త సరిచేసుకొంటారా ! చూడ్డానికి చాలా భయానకంగా ఉంది . . నూనె తీసుకు రమ్మంటారా?" మెత్తని శృతిలో అడిగిందిపార్వతి.

"వద్దులెండి !" అంటూ ఆమె చేతి అద్దం తీసుకొని అందులో తన ప్రతిబింబము చూసుకొంటూ దువ్వెనతో చెదరిన జుత్తుసరిజేసికొన్నాడు.

"కాస్త వేడివేడి టీ తీసుకోండి ఒంటికి మంచిది" అంటూ పార్వతి ఎప్పుడు వెళ్లి తీసుకొచ్చిందో సిద్ధంగా నిలుచుంది. కప్పులో పోసిన టీ ఆవిరి పొగలు చిమ్ముతోంది. వేళగాని వేళ తను వర్షంలో తడిచివస్తానని వీళ్లకు ముందుగానే తెలుసా ? టీ కాచి తనకోసం సిద్ధంగా ఎదురు చూస్తోన్నట్టు కనిపిస్తోంది. ఆయనవైపు చూసేడు ముడతలుపడ్డ ముఖంలో మందహాసం తొణికిసలాడుతోంది.

"తీసుకోండి" అన్నట్టు కనుబొమలు ఎగురవేస్తూ సాంకేతికంగా తెలియజేసేడు.

పార్వతి ట్రేలో నుంచి 'టీ' తీసుకొని శంకరానికి దగ్గరగా వచ్చింది.

ఆమె చేతినుండి టీతో నింపబడ్డ కప్పు, దాని కింద సాసర్ని, రెండు చేతులూ ఎత్తి అందుకొన్నాడు. పార్వతి అందిస్తోన్నప్పుడు చేతి వేళ్ల దూరంగా పెట్టుకోలేదు ఆ నునుమెత్తని వేళ్లను తాకుతూ, వణుకుతూ నాట్యం చేస్తోన్న కప్పుని సాసర్లోంచి దొర్లిపోకుండా కాసుకొంటూ ముందున్న టేబిలుమీద పెట్టుకొన్నాడు.

శంకరం తొట్రుపాటు చూసి పార్వతి గళుక్కున నవ్వబోయి పక్కనే కూర్చొన్న నాన్నను చూసి నవ్వుని మింగేస్తూ ఆపుకొంది.

"నే వచ్చినప్పుడు సజ్జనిండా పువ్వులు పట్టుకొని గుమ్మంలో నిలుచొన్న పాపేదీ ?" శంకరం వేసిన ప్రశ్న వాళ్ల కర్థమైనట్టు లేదు.

తండ్రీ కూతుళ్లు ఒకరి మొఖాలు ఒకరు చూసుకొన్నారు.

"పాపండీ ! గులాబీరంగు పువ్వుల గౌను వేసుకొంది. నన్ను వరండాలో చూసి ఆ కర్టెన్ తొలగించి, తుర్రుమని యీ హాల్లోకి పరువెత్తింది. అప్పుడు మీరు యిక్కడేగా చదువుకొంటూ కూర్చొన్నారు."

ముసలాయన చాలా అట్టహాసం చేసేడు. ఎంత హాసం అంటే ఆ నవ్వు శంకరం గట్టిగా కప్పు, సాసరు చేత్తో అదిమి పట్టుకోకపోయినట్టయితే యీపాటికి గదినిండా వాటి పెంకులు

దారి తప్పినా మాట తప్పినా

(17-వ పేజీ తరువాయి)

దొర్లుతూ ఉండాల్సింది. అలా నవ్వుతున్నవాడల్లా, చూస్తుండగానే ముఖంలో నవ్వు మాయమైపోయి—విచారసూచకంగా పెట్టి,

"వర్షంలో తడవటాన్ని కాస్త పైత్యం చేసువుంటుంది. అంతేగాని మా పెద్దమ్మాయి సుందరమ్మ, దాని పాప ఉష చనిపోయిం తర్వాత నా యింట్లో చిన్నపిల్లలు తిరగడం, ఆ ముద్దూ ముచ్చటా అన్నీ కరువైపోయినాయి—పోనీ ఇదైనా పెళ్లి చేసుకొని ఆలోటు భర్తీచేసి ముచ్చట తీరుస్తుందేమో అంటే నాకు పెళ్లే వద్దని గోల పెడుతోంది ఏవిటో—

"పోనీ నాన్నా! పెద్దవాడి వవుతోన్నకొద్దీ నీకు చాదస్తం ఎక్కువైపోతోంది. ఎక్కడ ఎలా మాట్లాడాలో తెలీదు" అని పార్వతి కోపంగా లేచి వెళ్లిపోయింది.

శంకరాని కేవీ అంతుపట్టటంలేదు. పార్వతి వెళ్లిపోతున్నప్పుడు ఆమె కాళ్లవైపు పరిశీలనగా చూసేడు సరిగ్గానే ఉన్నాయి. ఎంతో సుకుమారంగా, కుదురుగా పచ్చని ఛాయతో మిలమిల మెరుస్తోన్నాయి ముసలాయన పాదాలవైపు చూసేడు సవ్యంగానే ఉన్నాయి. అన్నట్టు యిందాక ఆ పాప పాదాలవైపు చూళ్లేదు. అవి తప్పకుండా వెనక్కు తిరిగి ఉండి ఉండాలి గుర్తులేదు ఈయనతో మీ పాప దెయ్యం అయి తిరుగుతోందని చెబితే నొచ్చుకొంటాడు. పాపం కూతురూ, పిల్ల — ఎలా చనిపోయారో? అడిగితే ! ఛ—పెద్దమనిషికి అవన్నీ జ్ఞాపకంచేసి యిప్పటికే మనస్సు నొప్పించాను. ఏదేనా టాపిక్ మారుస్తే మంచిది. పార్వతి తిరిగొస్తుందో రాదో ? ఎక్కడకు వెళ్లిపోయింది ? అవసరంగా పార్వతి కూడా మనస్సు కష్టపెట్టుకొంది.

"పాపం పార్వతిని" శంకరం సన్నగా గొణిగాడు.

"దానికి కోపం ఎప్పుడూ ముక్కుమీ దుంటుంది చూడండీ ! ఒక్క నిమిషంలో నాన్నా ! అనుకొంటూ నవ్వుతూ నా తల్లి తిరిగొస్తుంది" అన్నాడు చేతి రుమాలుతో కళ్లు వత్తుకొని కళ్లజోడు పెట్టుకుంటూ.

"నే నెవర్నో ఏమిటో నా విషయం ఏమీ తెలుసుకోకుండానే నన్నింత అభిమానిస్తున్నందుకు మీకు కృతజ్ఞత ఎలా చెప్పాలో అర్థం కావటంలేదు."

"చూడండీ ! మిమ్మల్ని గురించి నాకేవిధమైన అనుమానంలేదు. అసలు నే నెవర్నీ ద్వేషించలేను. హత్యలు, దొంగతనాలు, దోపిళ్లూ చెయ్యగలరనే నమ్మకం మిమ్మల్ని చూడగా నాకు కలగటం లేదు అలాగే నా విషయంలో కూడా మీకేమీ అనుమానం అక్కర్లేదు. ఇది నా స్వంత యిల్లు దీని చుట్టూ వందెకరాల పొలం, పొలానికి ఎగువ పనివాళ్ల కొంపలు, పశువులదొడ్లూ, అంతకంటే ఒకర్ని గురించి ఒకరు తెలుసుకో నవసరంలేదు. రోజుల తరబడి తెలుసుకోవడాలు — హృదయాన్ని విప్పి, చించేసి మూటలు కట్టుకు కూర్చోవడాలు అంటే నాకు సరిపడదు మీరు వర్షంలో తడిసి ముద్దయ్యొచ్చారు. మీకు కాస్త ఆతిథ్యం యివ్వటం నా విధి అంతకుతప్ప మీ పుట్టుపూర్వోత్తరాలు, గోత్రనామాలతో చెప్పమని, జీతం ఎంతని, రాబడి ఎన్ని అంకెలమీద నడుస్తోందని ప్రశ్నలువేసి వేధించుకు తినదలుచుకోలేదు "బైట చీకటి — యీ రాత్రికి యింత హాయిగాతిని, పడుకొని విశ్రాంతి తీసుకొని ఉదయాన్నే మీ పనులు మీరు చూసుకోండి" అన్నాడు. పార్వతి వచ్చి చిరునవ్వుతో నాన్న పక్కనే కుర్చీలో కూర్చొంటూ,

"తొమ్మిదయింది" అని వాచీ ఆయన కళ్ల ముందు పెట్టి చూపించింది.

"అన్నట్టు సరిగ్గా తొమ్మిది గంటలకు నేను నిద్దరపోవాలి మళ్లీ ఉదయం నాలుగ్గంటలకు లేస్తాను ఈలోగా ప్రళయం వచ్చినా, ప్రపంచ యుద్ధం జరిగినా లేచేది లేదు టయిము ప్రకారం ఎప్పు డేది చెయ్యాలో అది చెయ్యడం నా కలవాటు అలా అని అందర్నీ నన్ను ఫాలో అవమనే మనస్తత్వం కాదు. పార్వతి మీకు సుష్టుగా ఆవకాయ, పెరుగు వేసి భోజనం పెడుతుంది బహుశా ఆమ్లెట్ కూడా, ఏం పార్వతీ ! అవి తిని పడుకోండి గుడ్‌నైట్. గుడ్‌నైట్ తల్లీ !—" అని ఎదురుచూడకుండా ఆయన గదిలోకి వెళ్లిపోయారు ఆ ప్రవర్తనకి శంకరం నోరొదిలి చూస్తూ నిలుచున్నాడు ఎదురుగ్గా పార్వతి నవ్వుతూ కనిపించేసరికి సిగ్గుపడిపోయాడు పార్వతితో ఏవిధంగా ప్రస్తావించాలో ఉపోద్ఘాతంచిక్కడంలేదు.

"అన్నీ సిద్ధంగా ఉన్నాయి ఇప్పుడే భోజనం చేస్తారా ! కాస్త ఆగి తింటారా ? మీ యిష్టం."

"మీ యిష్టం" అన్నాడు శంకరం ఆమె లాలిత్యాన్ని జుర్రేసుకొంటూ.

"బాగుందండోయ్ భోజనం చేసేది మీరా నేనా ? నా భోజనం ఎప్పుడో అయిపోయింది. భోజనం రడీ తల్లీ అని వంటవాడు అనగానే ఒక్క గంతులో వెళ్లి టేబిలు ముందు కూర్చొంటాను. అదీ నా పద్ధతి."

"అవుతే ఆకలేస్తోంది పదండి" అంటూ శంకరం లేచేడు. పార్వతి దారి చూపిస్తూ భోజనాల గదివైపు నడచింది శంకరం ఆమె ననుసరించాడు. ఇంటిలో ప్రతి వస్తువా ఎంతో నున్నితంగా, పొందిగ్గా ఎక్కడుండవలసిన వస్తువు అక్కడుండి, వాళ్ల సంస్కారాన్ని మనసుకి హత్తుకొనేలా చేస్తున్నాయి శంకరానికి ఇంద్రభవనంలో విహరిస్తోన్నట్టుంది

"ఇల్లూ ఒళ్లూ శుచిగా వుంటే మనసు కూడా నిర్మలంగా ఉంటుంది పార్వతి ఒడలో సన్నజాజి పూలు ఎంత అందంగా ఉన్నాయి ఆ జడ పొడుగ్గా నల్లని కాటుకలా ఉండి మిలమిలా మెరుస్తోంది. జడ విప్పి పట్టులా ఉన్న కేశాలతో తన ముఖం, శరీరం దాచుకోవా లనిపిస్తుంది

"రండి, కూర్చోండి" అన్నది పార్వతి.

శంకరం కుర్చీలో కూర్చొన్నాడు. మాటలు దొరకటంలేదు. పార్వతి అతని కెదురుగ్గా ఉన్న కుర్చీలో కూర్చొని వెండిపళ్లెంలో అన్నం వడ్డించింది. తెల్లని బల్లమీద వెండి కంచంలో బువ్వ మల్లెమొగ్గల్లా విచ్చుకొంది. వేతిగిన్నె చేతి కందిం

చింది మువ్వగుండ చెమ్చాతో అన్నమ్మీద వేసింది. వంగి ఆవకాయ పళ్లెంలో వడ్డిస్తోన్నప్పుడు ఆమె జడలో తురుముకొన్న పువ్వులు అతని ముక్కుని రాసుకొన్నాయి. శంకరం ముగ్ధుడైపోయాడు. జన్మ తరించిపోయింది.

"గాజు ప్లేట్లో ఆమ్లెట్ వేడివేడిగా ఉంది పార్వతి స్వయంగా తయారు చేసిందా ? చాలా తమాషాగా ఉండే ఫలానా వంటకం నీకు పెడుతుందని ఆయన దివ్యదృష్టితో చూసి చెప్పినట్టు చెప్పాడే అట్లా చేసుకోవడం కూడా నేర్చేనేమో?" అనుకున్నాడు శంకరం.

పార్వతి ఎదురుగ్గా కూర్చొని శంకరాన్ని చూస్తోంది. దొండపండులా ఉన్న ఆమె పెదాల పైన చిరునవ్వు నిర్మలంగా ప్రకాశిస్తోంది విచ్చుకొన్న బొగడపువ్వులా, పారిజాతంలా, మల్లెపువ్వులా మెరిసిపోతోంది "ఒక్కసారి హృదయానికి హత్తుకొనే భాగ్యం తనకు కలుగుతే ఎంత బావుణ్ను!" అనుకొన్నాడు శంకరం.

పార్వతి వేళ్లతో టేబిలుమీద వట్టినే మూగ భాషకు లిపి కడుతోంది.

"మీరేం చదువుకొన్నారు" పార్వతి జవాబు చెప్పలేదు. ఏం చదువుకొంటేనేం?అన్నట్టుచూసింది.

"హా—ఏం ప్రశ్న ! విజ్ఞానం, నాగరికత అన్నీ మూర్తీభవించినట్టు ఆమె కనిపిస్తోంటే డిగ్రీలతో ఆమె సంస్కారాన్ని కొలవటమా ! యింత లేత వయస్సులో కూడా ఎంత సహనం! సిగ్గు వడిపోయి ముడుచుకొని దూరంగా పారిపోవటం లేదే ! నెమలిపురి పిట్టలా పురి విప్పుకొని సింహాసనంమీద కూర్చొన్నట్టు ఎదురుగ్గా రోజ్ వుడ్ కుర్చీలో కూర్చొందే"

వద్దంటున్నా వినక మళ్లా కంచంలో అన్నం వడ్డించి, చిక్కని పెరుగు వేసింది తృప్తిగా భోజనం చేసేవరకూ చెంత కూర్చొని చేతులు తుడుచుకొనేందుకు తువ్వా లందించింది శంకరం చేతులు తుడుచుకొంటూ "మీరింత వేగం పెళ్లి చేసుకోరా ?"

"ఏం ? మీకు చేసుకొందామనిపిస్తుందా ?" పార్వతి నవ్వుకొంటూ వెళ్లిపోయింది. శంకరానికి షాక్ తగిలినట్టయింది.

నే నెవర్నో కనీసం నాకు పెళ్లయిందో లేదో అన్న ఆలోచన లేకుండా ఏమిటలా అడుగుతుంది ?"

భోజనాలగది వదలి హాల్లో అడుగు పెట్టే వరికి పార్వతి వక్కపొడితో సిద్ధంగా సోఫాలో కూర్చొనుంది.

"ముక్కూ మొఖం ఎరుగని నన్ను పార్వతి ఎందుకింత ఆదరణతో చూస్తోంది? ఏమిటి? ఆవిడ ఉద్దేశం ! అదేదో తేల్చుకోవాలి"

"నేను ఊఁ — అంటే నన్ను చేసుకోవడానికి సుముఖంగా ఉన్నారా ?" అంటూ ఆమె చేతిలోంచి వక్కపొడి తీసుకొని నోట్లో వేసుకొన్నాడు

"ఏమిటి చేసుకొనేది ? దుష్యంతుడూ, శకుంతలా వ్యవహారంలా ఉంది మీ మానాన మీరు దులుపుకొని వెళ్లిపోతే ఏడు ఘడియల్లో ఉంగా, ఉంగా అంటూ మా నాన్నగారు మనవడితో ఆడుకోవాలేం?" అంటూ సోఫాలోనుంచి లేచి శంకరం కుర్చీ వద్దకు వచ్చి అతనివద్ద నిలుచొంది.

శంకరాని కదేమిటో అర్థంకాలేదు. ఆమె కళ్ల

దారితప్పినా మాటతప్పినా

వైపు అమాయకంగా చూసేడు తన షర్టుమీద పాకురుతోన్న గొంగళిపురుగు గోళ్లతో పట్టుకొని కిటికీవైపు చరచరా నడచివెళ్లి కిటికీ తెరచి చీకట్లోకి విసిరేసింది. తిరిగి నవ్వుకొంటూ వచ్చి శంకరంవద్ద నిలుచొంది

"మనస్ఫూర్తిగా చెబుతున్నాను" అన్నాడు శంకరం

"మనస్సుకి కోర్టులూ, సాక్ష్యాలు, పురోహితులు అక్కర్లేదనా ? రండి అలసిపోయినట్టున్నారు కాస్త విశ్రాంతి తీసుకొందురుగాని" అని బెడ్‌రూం వైపు వెళ్లింది

శంకరానికే మ్మాట్లాడాలో తెలీడంలేదు పార్వతి గది తలుపులు తెరచి గుమ్మానికి రెండు చేతులూ ఆని—అలా నిలుచొనే ముఖం ఎత్తి తన కుడి భుజం మీదుగా నవ్వుతూ శంకరాన్ని పిలుస్తోన్నట్టు చూసింది అలా చూస్తోన్నప్పుడు ఎడమవేపున వేసుకొన్న పైట, పాము కుబుసంలా ఉన్న జడ

భర్త:-(భార్యతో) నీ కెన్ని సార్లు చెప్పాను. నలుగురితో మాట్లాడేప్పుడు ఇల్లు ఊడవటానికి పిలవొద్దని.

భార్య:-నాకేం తెలుసు. మీ దగ్గర కొచ్చేవారు పెద్ద మనుషులని.

వి. ఆర్. శేఖర్ (చేబ్రోలు)

జారి ఒకదానితో ఒకటి చట్టాపట్టాలు వేసుకొన్నాయి శంకరం ఆమె దగ్గరకు వెళ్లి వెనుక నిలుచొని ఆ వేణిక ప్రసూనాలపరిమళాల మీదుగా విశాలమైన పడకగదిలోకి చూసేడు గది మధ్య హంసతూలికాతల్పంలా పరచుకొన్న మంచం దాని మీద మెత్తని దిండ్లు, గదంతా కళకళలాడుతూ కనిపించింది

పార్వతితో కలిసి గదిలో ప్రవేశించాడు. కిటికీలు తెరవలేదు బైట యింకా సన్నని జల్లు పడుతోంది

ఆ రూములో గోడలన్నీ ఎంతో నీటుగా ఉన్నాయి. రెండంటే రెండే ఫోటోలు చక్కని చట్రాలతో గోడను అంటిపెట్టుకొని కన్నుల పండువగా ఉన్నాయి శంకరం మంచంమీద కూర్చొన్నాడు. పరుపు మెత్తగా శరీరాన్ని అంటిపెట్టుకొని గిలిగింతలు పెడుతోంది అతని పక్కనే పార్వతి కూర్చొని మంచాన్ని ఆనుకొనివున్న పుస్తకాల స్టేండు నుంచి పుస్తకం తీసి పేజీలు తిరగేస్తోంది అందులో దేన్నో వెతుకుతోంది

"ఇల్లంతా ప్రశాంత వాతావరణంతో నిండి ఏకాంతంగా ఉంది పార్వతి నాన్నా, తనూ తప్ప వేరే మగపురుగు లేదు ఆయన నిద్దరపోయే ఉంటాడు. ఒక్క గంట కిందట తనెవరో — ఎన్నో సంవత్సరాలుగా తనతో పరిచయం ఉన్నట్టు పార్వతి ఎంత చనువుగా మాట్లాడుతోంది" అనుకొన్నాడు

ఆమెపైట జారి తెల్లని పరుపుమీదుగా దొర్లి ఆ మెత్తని సిల్కుచీర శంకరం కాళ్ల ముడుకులు మీద పడి గిలిగింతలు పెట్టింది.

చీర కొంగు తీసి చేత్తో పట్టుకొన్నాడు

"సారీ" అంటూ పార్వతి పైట అతని చేతి నుంచి విడిపించుకొని యెద కప్పుకొంది

"అట్లా జారినట్టు గుర్తు చెయ్యకుండా ఉండవలసింది" అని శంకరం అనుకొన్నాడు

పార్వతి తిరిగి మాట్లాడలేదు నిశ్శబ్దంలో కాలం కరిగిపోతోంది శంకరం ఊహాలకు మాటల ద్వారా రూపకల్పన చెయ్యలేకపోతున్నాడు

పార్వతి అకస్మాత్తుగా లేచి నిలుచుంది

"ఈ పక్కగదిలో చదువుకొంటూ పడుకొంటాను మీకేమైనా కావలిస్తే నన్ను పిలవండి. నిద్దరపోతున్నా లేపొచ్చు మంచినీళ్లు కూజాలో ఉన్నాయి" అని చెప్పి పుస్తకం చేత్తో పట్టుకొని వెళ్లిపోయింది

వెళ్లిపోతున్నప్పుడు పిలవాలనిపించింది పిలవలేకపోయాడు మెత్తని తలగడాలో తల అన్చి పడుకున్నాడు

పార్వతి తిరిగి వచ్చింది

"మీకు నిద్దరొస్తున్నప్పుడు లైటు ఆర్పేసుకోండి స్విచ్చి ఎక్కడుందో మీకు తెలుసా" అని పుస్తకాల స్టేండు వైపు వేలు చూపింది

అర్థమైనట్టు "సరే !" అన్నాడు శంకరం. పార్వతి తలుపు దగ్గరగా వేసుకొని వెళ్లిపోయింది. తనొక్కడూ ఎలా గడపటం ? పార్వతి దగ్గరున్నంతసేపూ ఆమెతో ఏవేవో తియ్యని కబుర్లు చెబుతూ ఆమె మాటల్లో తేనె జుర్రుకొంటూ మత్తెక్కిపోవా లనుకున్నాడు ఆ ఆశను నిరాశచేసి పార్వతి వెళ్లిపోయింది

పుస్తకాల దొంత చూసేడు వాటిని వేళ్లతో తడిమి కూడా చూసేడు రుచించలేదు చీర కొంగు పట్టుకున్నప్పటిలా ఒళ్లు జ్వలించలేదు. దీపం మీటనొక్కి పక్కమీద పడుకొన్నాడు గది నిండా చీకటి ముసుగేసుకుంది గది బయట నిశి, నిశ్వాసము, కప్పలు, సిమ్మెట్లు, చీకటి పురుగులు, తుఫానుగాలి—కన్ను మూద్దామన్నా మూతవడ్డంలేదు పాప వస్తుందేమో ? దెయ్యం అయి తిరుగుతోంది వరాండాలో తనకు మూడు గజాల దూరంలో నవ్వుతూ నిలుచొంది మునలాడు హేళనచేసి రాక్షసిలా నవ్వేడు వికృతంగా ఉంది ఆ నవ్వు ఈ చీకటి, భయం, దెయ్యంపాప ఎంచక్కా కర్టెన్ పట్టుకొని నిలుచుందేమో" అనుకొని లైటు వేసేడు

పగలబడి నవ్వినట్టు గదిలో లైటు వెలిగింది. లేచి తలుపు తీసుకొని హాల్లోకి వెళ్లేడు. హాల్లో లైటు కూడా వేసి పోర్టికో వైపు తలుపులు తెరచి కర్టెన్ తొలగించి చూసేడు గాలికి మాలతీలతవద్ద ఆరబెట్టిన బట్టలు రెపరెప కొట్టుకొంటున్నాయి ఎక్కడా—ఎవరూ తిరుగుతోన్న సవ్వడి వినిపించలేదు. దెయ్యంపాప కనిపించనూలేదు. "అయినా ఆ చీకట్లో ఏం కనిపిస్తుంది" అనుకొన్నాడు. వీధిలైటు స్విచ్చికోసం ప్రయత్నించి ఒకట్కి రెండు మీటలు నొక్కి చూసేడు.

ట్యూబులైటు వెలిగి వెన్నెల విరిబూయలేదు. ప్రయత్నం విరమించుకొని, తలుపు గడియవేసి తిరిగొస్తున్నప్పుడు పారతి గది తలుపు కాస్త తెరచుకొని సన్నని వెల్తురు జాలుగా కుర్చీలమీద పడుతూ కనిపించింది

"పార్వతి యింకా పడుకొన్నట్టు లేదు" తలుపు దగ్గరగా వెళ్లి చూసేడు మంచంమీద వెల్లకితలా పడుకొని చదువుకుంటోన్నట్టుంది. దిగువవరకూ జారిన జడ పాములా పరచిన తివాసీ మీద కదుల్తోంది పిలవమంది కదూ! పిలుద్దామా! పిలుస్తేనో" అనుకొన్నాడు. సిగ్గుపడిపోయి పిలువకుండానే తన గదిలో ప్రవేశించి మంచంమీద కూరుకుపోయాడు ముఖం మెత్తని తలగడాలో నొక్కిపట్టి దాచుకున్నాడు

"రాత్రి ముదిరిపోతోంది. లాభంలేదు అనుకొన్నాడు

"చూ చూ చూ చో" మని పెంకులు ఎగిరిపోయేలా హోలుగుండా పెద్ద కేకలు వినిపించాయి మంచానికి గజ మెత్తుమీద కురికి గడగడ వణికిపోతూ లేచి నిలుచున్నాడు పార్వతి ధణేలున తలుపు తోసుకొంటూ గదిలో కొచ్చింది శంకరం తొ ట్రు బా టు చూ సిం ది న వ్వు కుం టూ, "క్షమించండి మా నాన్నగారికి ఏదొచ్చినా ఉపద్రవమే నిద్దట్లో అప్పుడప్పుడు కలవరిస్తారు మీాతో యిందాకనే చెబుదా మనుకొని మరచిపోయాను పాపం ." అంటూ శంకరం చెయ్యి పట్టుకొని మంచంమీద కూర్చోపెట్టింది.

చెమటపోసి ఉక్కపెడుతోన్నా—

"ఆహాఁ, లేదండీ! ఏమిటో తెలీక కాస్త గాబరా పడ్డాను రండి కూర్చోండి" అన్నాడు శంకరం నాలిక తడి చేసుకొని

పార్వతి శంకరాన్ని ఆనుకొంటూ దగ్గరగా జరిగి కూర్చొంది

"మంచినీ ళ్లివ్వనా."

"తేంక్స్"

"భయపడ్డారా ?"

"ఉహుఁ!"

"మీరెందుకు పెళ్లి చేసుకోలేదూ ?" శంకరానికేం చెప్పాలో తోచలేదు అలా అడుగుతుందని అనుకోలేదు. అయినా కాస్త ఆలోచించాడు అబద్ధం చెబితే మంచిదని తోచింది

"నేనూ మీలాగే పెళ్లి చేసుకోనని భీష్మించుక్కూర్చున్నాను"

"నేను కూర్చోలేదే, తగిన వరుడు దొరికితే సిద్ధంగానే ఉన్నాను నే యిష్టపడితే నన్ను చేసుకొంటారా !"

శంకరానికి సమస్యే "ఏమని చెప్పడం ? ఎంత చనువుగా అడిగేసింది ! అమాయకురాల్లా ఉంది తనను నమ్మేసింది"

మెత్తగా పువ్వుల్లా ఉన్న ఆమెచేతులుపట్టుకొని "నిన్ను తప్పకుండా చేసుకొంటాను జీవితమంతా నీకు అంకితం చేస్తాను. నామాట నమ్ము" అంటూ తన హృదయానికి హత్తుకొన్నాడు

అట్లా హత్తుకొంటోన్న చేతుల్ని ఒక్క వూపుతో విడిపించుకుని తుర్రున పరుగెత్తుకొని గుమ్మంవరకూ వెళ్లి అక్క డాగిపోయింది శంకరం లేచి ఆమె వద్దకు వెళ్లబోయాడు. పార్వతి తనే తిరిగి వచ్చింది శంకరాన్ని కూర్చోపెట్టింది

ఆ ఒయ్యారానికి ముగ్ధుడై కళ్లు చారెడేసి చేసుకొని ఆమెను చూసేడు. పార్వతి అతనిని జాలిగా చూస్తూ "పాప మీకు కనిపించిందన్నారు కదూ ?"

"అవును నవ్వుతూ నన్ను పిలిచింది"

"పాప దెయ్యం అయిందంటే మీరు నమ్ముతారా ?"

శంకరానికి మళ్లీ ఒక సమస్య కళ్లతో చూస్తే నమ్మనని ఎలా చెప్పటం ?

"మీరు సరిగ్గా చూసేరా ?"

"అవును వెన్నముద్దలా ఉంది"

"దెయ్యాలంటే మీకు భయంలేదా ?"

"ఎందుకులేదూ! దెయ్యాలు పీడించుకు తినకుండా వదుల్తాయా! నీకూ పాప కనిపిస్తుందా ?'

"ఎప్పుడేనా కనిపిస్తుంది కాని ఎవర్నీ పీడించుకు తిన్నట్టు లేదు దాని మానాన అది ఎక్కడో గాలిలో తేలిపోతూ, సన్నగా పాడుకొంటూ స్వేచ్ఛగా తిరుగుతుంది" అంటూ పార్వతి అతని భుజంమీద తల పెట్టుకొని కళ్లు తుడుచుకొంది

"పాపను చూసి భయపడతా ననుకొంటున్నావా ? అలా ఎప్పటికీ అనుకోకు పార్వతీ" అంటూ ఆమెను దగ్గరకు తీసుకోబోయాడు పార్వతి మళ్లీ యిందాకట్లా చ్రరున లేచి, శంకరం బుగ్గమీద అంటీ అంటనట్టుగా ముద్దు పెట్టుకొని—

"ఉదయాన్నే నాన్నతో చెప్పండి—పెళ్లి విషయం . ." అని గలుక్కున నవ్వి తిరిగి చూడకుండా తన గదివైపు ఒక్క పరుగున వెళ్లి తలుపులు మూసుకొంది.

శంకరం ఆమె గది వరకూ వెళ్లి తలుపు లోన గెడవేసి ఉండటం గమనించి తిరిగి తన గది చేరుకొని కూజా ఎత్తి గడగడా కడుపు పట్టినన్ని మంచినీళ్లు తాగి లైటార్పి పడుకొన్నాడు

నిద్దర మట్టుకు రావడంలేదు, ఆవలింతలుతప్ప.

తను చెప్పినంతవరకూ నిజమనుకొని నమ్మేసింది ప్రాణంతో సమానంగా చూసుకొంటానంటే అంతలావున పొంగిపోయింది. తప్పకుండా మళ్లీ వస్తుంది. సౌందర్యం అంటే అలా ఉండాలి అంతేకాదు దానికి తగ్గ నిర్మలత్వం, అమాయకత—ఆహా" అనుకొంటూ కళ్లు మూసేడు

కాస్త నిద్దర పట్టింది నిద్దట్లో తన నొసటిమీద మెత్తని చేతితో ఒత్తుతున్నట్లయి కళ్లు విప్పి చూసేడు చీకట్లో నల్లగా ఏదో ఆకారం తనవద్ద కూర్చొన్నట్టు కనిపించింది భయంతో వణికిపోతూ 'బాబోయ్' అని కొట్టుకోవటంలో చెయ్యి స్విచ్‌మీద పడి లైటు వెలిగింది

పార్వతి ముసి ముసి నవ్వులు నవ్వుకొంటూ లేచి నిలుచొంది తన అకారణ భయానికి సిగ్గుపడిపోతూ ముఖం రెండు చేతుల్లోనూ దాచుకొన్నాడు పార్వతి తన మెత్తని చేత్తో శంకరం రెండు చేతులూ తీసి పట్టుకొని, బుగ్గమీద రెండో చేత్తో చిన్న చిటికవేసి మళ్లా తుర్రున ఉడాయించింది

తనను తాను తిట్టుకొంటూ దుప్పటి తీసి పూర్తిగా ముసుగుపెట్టి శంకరం పడుకొన్నాడు. గాఢంగా నిద్దర పట్టేసింది. ఎంతసేపు అలా పడుకొన్నాడో తెలీదు గాని—ఎంతో కొంతసేపటికి నిద్దర పూర్తిగా తీరినట్టయి ఒళ్లు విరుచుకోబోయాడు. శరీరాన్ని అంటిపెట్టుకొన్న మెత్తని పరుపుల్లేవు చేతుల ముడుకులు విరిగేలా గచ్చు నేల పెడీలున చేతులకు తగిలింది కళ్లు విప్పి చూసేడు.

చీకటి పోయి పగటి వెలుగొచ్చింది

కోడు విరిగిన మంచం మధ్య నేలమీద తనున్నాడు. ముట్టుకొంటే బూడి దయిపోయే పట్టెడ ముక్కలు చీలికలై మంచపు పట్టెను అంటుకొని వేళ్లాడుతోన్నాయి.

ఒక్క కుదుపుతో లేచి గది చుట్టూ కలయజూసేడు పొగచూరిన గోడలనిండా సాలెగూళ్ళు నేసుకొని కనిపిస్తోన్నాయి

చెంగున కుప్పించి, వో ఎగు రెగిరి లేడిలా దాటుకొంటూ హోల్లో కొచ్చాడు దాటుకొంటూ వస్తోన్నప్పుడు పరుగుల్లో కాలికేదో తగిలి గలగల శబ్దం చేసుకొంటూ దొర్లింది శంకరం నిలుచొని నిదానంగా చూసేడు. సొట్టలు పడిపోయి జల్లెడలా చిల్లులతో ఉన్న పింగాణి పళ్లెం, బెళ్లలు బెళ్లుగా వూడిపోయిన దాని రంగు, తుప్పుపట్టిన పాడితో పళ్లెం చుట్టూ రాలి అసహ్యంగా కనబడుతోంది

ఊరగాయ వేసిన జాడీ డొక్కుపోయి మకిలి మకిలిగా ఉంది చెమ్చా ఆకారంలో శిధిలమైపోయిన ఎముకలు, చితికిన అద్దం పెంకులు, చిల్లులుపడి లొత్తలోయి ఒడిలిపోయిన సీమవెండి, నేతిగిన్నె, బూజుపట్టిన ఆమ్లెట్టుల మట్టిప్లేటు, విరిగిన కుర్చీ ముక్కలు, బల్లలు, సగం విరిగిపోయి కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న పైకప్పు, రాలిన పెంకుల గుట్టలు

"అయ్య బాబోయ్ ! అనుకొని మరొక్క దాటుతో చెదపట్టిన తలుపులు తోసుకొని ఇంటి వెలుపలకొచ్చి పడ్డాడు

సైకిల్ కోసం నాలుగు దెసలా తల గిర్రున చక్రంలా తిప్పి చూసేడు కనిపించలేదు

ఆరవేసిన బట్టలు గుర్తుకొచ్చి ఒంటిమీద చూసుకున్నాడు. తన బట్టలే! ఎక్కడ కక్కడ చిరిగి పీలికల్లా వేళ్లాడుతోన్నాయి

"అయ్యయ్యో"అనుకొంటూ ముందుకి నడిచేడు.

చద్దికూడు తిని, అంబలి పట్టుకొని రంపా కోతకు వెళుతోన్న అయినాడ అప్పలస్వామి పీలికలైన బట్టలతో దెయ్యాలకొంప దిగివస్తోన్న శంకరాన్ని చూసి—

"వోరి బాబోయ్ ! దెయ్యం ! సంపేహినాదేస్" అని ఒక్క గావుకేకేసి చేతిలో ఉన్న అంబటిసట్టి ఉట్టితో సహా విసిరేసి పరుగుచ్చుకొన్నాడు.

శంకరం వాడి కేకల్తో మరింత హడలిపోయి తను గూడా పరువెత్తాడు. పరువెడుతోన్నప్పుడు కట్టుకొన్న గుడ్డపీలికలు గాల్లో ఎగురుతూ అసహ్యంగా, వికృతంగా కనిపిస్తోన్నాయి

వెనక శంకరం తరుముకురావడం చూసి అప్పలస్వామి తన వేగాన్ని మరీ హెచ్చించి అరుపులూ, పెడబొబ్బల్తో ఒగుర్చుకొంటూ ఆకాశానికీ భూమికీ అందకుండా గాల్లో తేలిపోతూ వూసలా దూసుకుపోతున్నాడు

శంకరం అప్పలస్వామి తన వేషం చూస్కి తన్ను

దెయ్యం అనుకొన్నాడని గ్రహించి, అతన్ని పట్టు కొని నిలబెట్టి తన అవస్థ చెప్పుకోవాలని, పరుగుల గుల్ లో ఉన్న నైపుణ్యం యావత్తూ ప్రదర్శిస్తూ ఉన్న సత్తువను వినియోగించుకొంటూ అప్పల స్వామి వెంట పరుగెడుతున్నాడు.

ఇద్దరిలోనూ ఎవరి పేగులు తెగిపోతాయో చెప్పడం కష్టం అన్నంత వేగంతో వాళ్ళు పరుగెడు తోండగా అదృష్టవశాత్తూ ఎదూరుగ్గా గొర్రెల మంద అడ్డొచ్చింది. అప్పలస్వామి వేగం తగ్గి పోయింది. శంకరం అమాంతంగా వెళ్ళి అప్పల స్వామి నడుం వాటేసి పట్టుకొన్నాడు.

భయంతో అరుస్తూ అప్పలస్వామి తన చేతికి తోచినట్టూ శంకరం వీపు చదును చేస్తున్నాడు. ఆ గుద్దులకి,

"బాబోయ్ ! వాయనోయ్ ! నన్ను చంపకురా దేవుడా ! నేను దెయ్యాన్ని కాను—మనిషినే—శంక రాన్ని !" అని గుద్దుకో అరుపు చొప్పున శంకరం అరుస్తున్నాడు.

పిల్ల రణగొణధ్వని విని గొర్రెలు చెల్లాచెదురై పరుగెడుతోన్నాయి. గొర్రెలు విడిపోవడం చూసి కేకలూ, అరుపులు విని ఎవరో మనుషులు కొట్లాడుకొంటున్నారని పెద్ద కోనారి, గొల్ల గురయ్య, వాళ్ళ మధ్యకొచ్చి యిద్దర్నీ చెరో చేత్తోను పట్టుకొని విడదీసేడు.

గురయ్యను చూసి అప్పలస్వామి ధైర్యం తెచ్చు కొన్నాడు. పొరపాటు గ్రహించి సిగ్గుపడ్డాడు.

శంకరం తన్ను రక్షించమన్నట్టు కోనారివైపు దీనంగా జాలిగా చూసేడు.

"తమ రెవరు బాబూ?" అనడిగేడు కోనారి.

"పాలవలస రంగరాజుగారి అల్లుణ్ణి. నిన్న సాయంకాలం వర్షం వచ్చి దారితప్పి తడిసి ముద్దయి చీకట్లో చిక్కుకుపోయాను. ఆ పాడుకొంప పెద్ద బంగాళాలా కనిపించి రాత్రంతా అందులో .... " శంకరం వాక్యం పూర్తిగాకమునుపే గురయ్య పగల బడి నవ్వేడు.

అప్పలస్వామి కూడా నవ్వి "యిర్నే దెయ్య మనుకొని బేజారెత్తిపోనానేస్" అన్నాడు.

"సినెర్నేయ్ ! నాన్ రాపోతే అయ్యగోర్ని అయిపు నేకుండా ఉట్టి పున్నేనికి సంపీసొగ్గీసేడివి సూడెలా దొరికిపోనావో" అన్నాడు కోనారి గురయ్య.

"కానుకోనేపోనాను గురయ్యమావా ! ఏటిదో అనుకొన్ను. కోతకి బెల్లమైపోనాది. ఆల్లివైతే ఆ మేస్టి రొల్లకోడు బస్తాను బాటేసుకోకండి" అని చెప్పి అప్పలస్వామి వెళ్ళిపోయాడు.

కోనారి గురయ్య శంకరంవైపు చూసి,

"గడిసేపు కూసొండి బాబు ఆయాసం—ఒగ్గిం తరవా వెల్దురుగాని" అని శంకరం చెయ్యి పట్టుకొని కూర్చోపెట్టేడు.

శంకరం కూర్చొన్నాడు.

"ఈటి కద సేనోటుందండయ్యగోరూ" అని చెయ్యెత్తి చూపిస్తూ,

"అదిగో గట్టుటు సూడండి ఆ కనిపిస్తున్న మొండి గోడ్నేదూ ? ఆ మేడ మేడంతా ఆరాజుగోరిదే. గోపి రాజుగోరని — మా గగనమైన మారాజునెండి. నన్ను మాదయగా జూసెరు గొసెట్టుకొన్నది నగా యిరు—ఆరికాడే నాను గొర్రెలు కాసేడ్ని. ఈ పుల్ల

గొర్రి—ఆ ఎల్లమచ్చలవడ్డ ఆరిచ్చినాటి సంతతే మా దొడ్డ పెట్టువు. పెదరాజుగోరంటే సుట్టు పక్కలంతా అదలు."

"ఆ రాజుగారా !" అన్నాడు శంకరం విందామనే ఆసక్తిలో.

"ఇనండి ! రాజుగోరి భార్య, పెదరాజుగోర్ని సిన్న పిల్ల సిట్టెమ్మగోర్నీ ఒగ్గీసి నా సిన్నతనాంలోనే సొర గాని కెళ్ళిపోయినారు. ఆ సిట్టెమ్మగోర్ని యిర్లింత పిల్లకాడ్నుంచి పెదరాజుగోరు సేతుల్లో ఎట్టుకొని పెంచి పెద్దాయిడ్ని చేసినారు. ఆ యమ్మగోరు పూం సూత్తుండంగానే సిన్నగాల్లోనెట్టెన్నాటికి పదా రేళ్ళు నిండి, బంగారంనాగ పచ్చగ నంతబారి, లచ్చిందేవినాగ మిలమిల మెరిసిపోతుండోరు.

పెదరాజుగోరు కూతుర్నొగ్గి ఒక్క సిటం ఎక్కడుండోరు కాదు. ఎక్కడికెళ్తే అక్కడికా యమ్మా యెంట నెల్లవల్సిందే. కూతురు పీన

ఒక పాలవాడు పాలుపితికి
సీటికోసం చాలాసేపు వెతికాడు.
కానీ ఎక్కడా సీట్లు చిక్కలేదు.
చాలాసేపు ఏడ్చాడు. ఆ ఏడుపు
(క) న్నీటితోనే పాలగిన్నె నిండి
పోయింది. దానినిచూసి చాలా
సంతోషపడి వెళ్ళిపోయాడు.
కె. కృష్ణారావు, (మద్రాసు)

అమతోటి రాజుగోరు మళ్ళీ యివాహం సేసుకోనేదు. బెమ్మవారి గుండిపోనారు.

ఆ రిలాగున్న టయాంలో రాజుగోరింటికి ఏట్నాల్లో గొప్ప సదూ సదివిన ఆరి మేనల్లుడు పద్దనాభరా జొచ్చిండు. ఆ మారాజుకిద్దెంతుందో ఉండుకూ ? చి —యారింట్లో అడుగెట్టినో డెట్టినట్టుండక యీా కబురాకబురు సెప్పి సిట్టెమ్మగోర్ని సిల్లగా వల్లో ఒడిసుకుండు. పెదరాజుగోరి కేటెరిక !

సిట్టెమ్మగో రా మాయిదరి మారాజోల్లో బడి పోయి, మాటల్తో మంత్రించీసి, పెదరాజుగోర్ని కూడ బోల్తా జీసీసినారు. ఆడి కబుర్లికి మోస పోయి పెదరాజుగో రొప్పేసుకుని, సిట్టెమ్మగోర్నిచ్చి, పద్దనాభరాజుకి యివాహం సేసీసినారు.

ఇంకేంటుంది ? పెళ్ళయినోరం నాటికే ఆయమ్మ కారేసుకొని బుర్రున పారొచ్చింది ! గొర్రె ల్నొగ్గీసి కారు సూద్దావని నాను పారొచ్చినాను.

అపొద్దు పెదరాజుగోరు యీాదరుగుమీద సదికిం బడి, తుపాకొట్టుకొని తాటిసెట్టు మొవ్వుల్ల గురే స్తున్నారు. కారు కారెనక మావందరం పొరాడత సూసి అరుగుమీన కొచ్చి నిలబడ్డారు. కారు దిగి పీసపాటోడి నాటకంలో సెంద్రమతమ్మనాగ—ఆయమ్మ సచ్చిన

పావని బుజాన్నాడీసుకుని తిన్నగా పెదరాజుగోరి కాడ కెళ్ళి ఆరి పాదంమీ దాపిల్ల నొడీసింది !

పెదరాజుగోరి కాయమ్మెవురో ఏటో అరదం కానేదు. బిక్కసచ్చిపోయి నిలబడ్డారు.

యీాసడంతాయిని అప్పుడే దుర్వారం దాటొ చ్చిన పద్దనాభరాజు ఆయమ్మని సూసి గతుక్కుమని పోయి నాలర మెత్తి పారిపోబోనాడు. ఆయమ్మ పద్ద నాభరాజు రెక్కట్టుకొని పెదరాజుగోరికాడకి నాక్కొచ్చి గోలగోలున గోలెట్టి, ఆయమ్మకి పద్దనాభరాజు సేసీసిన అన్యాయమంతా సెప్పుకొని ఏడిసీసింది.

కాల్లమీ దొడీసిన సిన్నపిల్ల తండ్రికోసం బెంగెట్టు కొన్ని సచ్చిపోనాదంట. ఆయమ్మని పద్దనాభరాజు పట్నాల్లో పేమించి అదేదో పెల్లి సేసుకుని, ఒగ్గీ సొచ్చినాదంట. ఆసంగ తెవురికీ సెప్పనేదు. పెదరాజు గోరుగాని, సిట్టెమ్మగోరుగాని కానుకోనేపోనారు. పద్దనాభరా జార్చి ముంచీనాడు.

అమాట్నె పెదరాజుగో రెక్కడ్నేని కోపంతో అగ్గి పిడుగై పోయి, యిల్లూ, ఒల్లూ మరిసిపోనారు. పద్ద నాభరాజుమీ దెక్కెట్టిన తుపాకీ బారొగ్గీసినారు. "డాం"మ్మని పేలి ఆ గుంగు పద్దనాభరాజు గుండెల్లో దూసుకుపోనాది ఆ మారాజు రగతాల్లో పడ్డిపోనాడు. ఆయేపు సూడ్నేకపోనాను. ఆ డటు వచ్చాడో నేటో! సిట్టెమ్మగోరు జామ్మని పరిగెట్టి— అబ్బమగో ! అటు సూడండి—ఆ పెద్దూతిలోకి దూకీసినారు.

ఆయమ్మకోసం పెదరాజుగోరు పరిగెట్టొల్నారు గాని నాలం నేకపోనాది. రాజుగోరి సేతికి దొరికినారు కాదు. బానంలాగెల్లి అందులో కురికీసినారు.

ఆ టయాంలో ఎండలు మా జోరుగున్నాయేమో —ను ఎండిపోనాది. నూతడుగుని బండరాతి పణుక్కి సిట్టెమ్మగోరి బుర్ర గుద్దుకొని రెండు సెక్క లైపోనాది. నుయ్యంతా రగతం రగత మయి పోనాది. ఆ నూతిగట్టుకాడ్నుండి పెద రాజుగోరు మరి తిరిగి రానేదు. సేతిలో తుపా కెత్తి గుండెమీ దెట్టుకొని పేల్చేసుకున్నారు రగతం సిమ్మింది. ఆ రగతాల్లో యిలవిల్లాడిపోనారు.

సావులన్నీ సూసినాను. బేజారెత్తిపోయి మంచం పట్టీసినాను. ఆ బిగిని మాగొప్ప కాయిలా పడిపో నాను. పోలాలావాసవాకా మన్నెగనేపోనాను. ఆ తర వాత్తెరిసిందంటెండి. ఆరంతా దెయ్యాలై పోనారు. మా ఒళ్ళమాల్ల దెయ్యాల్నెండి !" అని కోనారి గురయ్య దెయ్యాల కథ చెప్పేడు.

శంకరం తలమీద జుత్తు ఏదుబంది కొయ్యలా జిల్లున నిలుచుంది.

"పూం రోజా యిందమ్మటే తిరుగుతాం. మమ్మ ల్నేటనవు. ఎప్పుడన్నా—ఎవుడన్నా ఆటూనుకెల్తే, ఆటికేయిదంగా నన్నా అపకారం తలపెడితే ఆ డప్పాట్టుకో నొగ్గవు మాకా దెయ్యాలు. సత్తిమైన దెయ్యాలు, జాగర్తగా మసులుకోండి బాబుగోరూ" అని చెప్పి చెదిరిపోయిన గొర్రెలను కూడగట్టుకొని అదలించుకొంటూ వెళ్ళిపోయాడు కోనారి.

శంకరం సైకిలు వేతకాలన్న యోచన లేకుండా వెనక్కి తిరిగి ఎక్కడనుండి బయ ల్దేరాడో అక్కడికి పిక్కబలం అంతా ఉపయో గిస్తూ పరుగు పరుగున ప్రయాణం సాగించ సాగేడు.

★